మేకార్తి దినపత్రిక
PRGI NO: TGTEL/25/A2356

## కవిత కూడా కొరివి దయ్యం

### మంత్రి జూపల్లి కృష్ణారావు



మేకార్తి దినపత్రిక,గద్వాల: జిల్లా కేంద్రంలో 2- ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో.. మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ ఎమ్మెల్సీ కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

కవిత మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని అన్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తు చేశారు. కవిత కూడా కొరివి దెయ్యమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని కవితనే చెప్పారని తెలిపారు. తాను ఆనాడు మంత్రి పదవి కోసం బీఆర్ఎస్ పార్టీలోకి రాలేదని పేర్కొన్నారు. కానీ

ఆదివారం
SUNDAY
07.09.2025

కరీంనగర్
KARIMNAGAR
పేజీలు : 4
pages : 4
సంపుటి :1 || సంచిక :04 || ధర : 4.00

పౌర్ణమి

ఆదివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి:పౌర్ణమి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ము హూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT : WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ,ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHI DINAPATRIKA.COM

## అర్ధరాత్రి వరకు మెట్రో సేవలు

మేకార్తి దినపత్రిక, హైదరాబాద్:
నగరంలో వినాయక నిమజ్జనాల సందర్భంగా ప్రయాణికులకు మెట్రో అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ మేరకు ఇవాళ(శనివారం) మెట్రో సమయంలో మార్పులు చేశారు. నగరంలోని అన్ని మెట్రో స్టేషన్ల నుంచి ఈరోజు అర్ధరాత్రి 1 గంట వరకు మెట్రో రైలు సర్వీసులు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. నగరం వ్యాప్తంగా ప్రతిష్టించిన గణనాథులు ఇవాళ గంగమ్మ ఒడికి చేరనున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్లపై శోభాయాత్రలు నిర్వహిస్తూ.. భక్తులు గణనాథులను తరలించనున్నారు.





# రాజధానిలో భారీ డ్రగ్స్ దందా



మేకార్తి దినపత్రిక,హైదరాబాద్ :
హైదరాబాద్ కేంద్రంగా భారీగా డ్రగ్స్ దందా కొనసాగుతోంది అనడానికి ఈ ఫ్యాక్టరీనే ఉదాహరణ. వేల కోట్ల రూపాయాల్లో డ్రగ్స్ దందా చేస్తున్నట్లు తేలింది. బంగ్లాదేశ్‌కు చెందిన డ్రగ్స్‌తో మహారాష్ట్ర పోలీసులకు పట్టుబడడంతో.. ఆమెను విచారించగా ఈ డ్రగ్స్ తయారీ యూనిట్ వెలుగులోకి వచ్చింది.
హైదరాబాద్ కేంద్రంగా ఈ ఫ్యాక్టరీ నుంచి ఇప్పటికే కొన్ని వేల కోట్ల డ్రగ్స్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తుంది. తాజాగా జరిపిన దాడుల్లో రూ. 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని, ఆ ఫ్యాక్టరీని సీజ్ చేశారు.
మేడ్చల్ జిల్లాలో డ్రగ్స్ తయారీ యూనిట్ గుట్టురట్టు అయింది. డ్రగ్స్ తయారీ యూనిట్‌పై మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ పోలీసులు దాడి చేశారు. ఎండీ డ్రగ్స్ తయారీలో వినియోగించే 32 వేల లీటర్ల ముడి సరుకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిథైలెనెడియాక్సీ, మెథాంఫెటమైన్ వంటి ముడి పదార్థాలను సీజ్ చేశారు. ఈ ఫ్యాక్టరీలో తయారైన డ్రగ్స్ వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తేలింది. దేశంతో పాటు విదేశాలకు కూడా ఎండీ డ్రగ్స్‌ను సరఫరా చేసినట్లు గుర్తించారు. ఎక్స్‌టాసీ, మోలీ, ఎక్స్‌టీసీ పేర్లతో డ్రగ్స్‌ను నిందితులు సరఫరా చేస్తున్నారు. డ్రగ్స్ తయారీ యూనిటక్‌కు చెందిన 13 మందిని అరెస్టు చేశారు. ఈ ముఠా నుంచి సుమారు రూ. 12,000 కోట్ల విలువైన నిషేధిత మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు.
బయటపడిందిలా..
గత నెలలో మహారాష్ట్ర పోలీసులకు బంగ్లాదేశ్‌కు చెందిన ఫాతిమా డ్రగ్స్‌తో పట్టుబడింది. ఆమె నుంచి రూ. 25 లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆమె ఇచ్చిన సమాచారంతో మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పక్కా సమాచారంతో ఇవాళ మేడ్చల్‌లో దాడులు చేసి.. భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# గంగమ్మ ఒడికి గణనాథుడు

మేకార్తి దినపత్రిక , హైదరాబాద్:
ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు.
ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు. నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహాగణపతితో పాటు అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో గణపయ్యను కీర్తిస్తూ నినాదాలు చేశారు. 'జై జై గణేశా... బై బై గణేశా' అంటూ ఏకదంతునికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ అపుర్వ ఘట్టాన్ని వేలాది మంది ప్రజలు స్వయంగా వీక్షించగా.. కోట్లాది మంది టెలివిజన్‌లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రత్యక్షంగా చూసి పరవశించిపోయారు. ఇక, ఖైరతాబాద్ శోభాయాత్ర జరిగే మార్గంలో ముందుగానే పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పటిష్ఠమైన భద్రత చర్యలు చేపట్టడంతో బాహుబలి క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ప్రశాంతంగా ముగిసింది.


### తాజా రాజకీయాలపై

# కేసీఆర్ కీలక భేటీ



మేకార్తి దినపత్రిక, సిద్దిపేట:
ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో 4 గంటల నుంచి చర్చలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ మేరకు తాజా రాజకీయ పరిస్థితులపై కీలక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్‌రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు సమాచారం.
కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే..ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు వెళ్లినట్లు సమాచారం. శనివారం ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు తెలుస్తోంది. అయితే.. రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.
మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్‌రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు.
తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్‌సూద్ అస్వస్థత



మేకార్తి దినపత్రిక,హైదరాబాద్:
సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్‌సూద్ అస్వస్థత చెందారు. నిన్న కాళేశ్వరం కేసుపై అధికారులతో సమావేశం అయిన ప్రవీణ్ సూద్.. సమావేశం అనంతరం శ్రీశైలం వెళ్లారు. అయితే, శ్రీశైలం నుండి వస్తుండగా ఉన్నట్టుండి ఆయన అనారోగ్యానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనను హుటాహుటిన

## సీఎంతో పీసీసీ చీఫ్ కీలక భేటీ



మేకార్తి దినపత్రిక ,హైదరాబాద్,:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డితో మహేష్ గౌడ్ భేటీ అయ్యారు. ఇద్దరు నేతలు పలు కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌ను అభినందించారు సీఎం రేవంత్‌రెడ్డి.
మరోవైపు..సెప్టెంబరు 8వ తేదీన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. సోమవారం ఉదయం 11 గంటలకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరు కానున్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్‌లు, అనుబంధ సంఘాల చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ కోసం వేసిన కో ఆర్డినేటర్లు, అధికార ప్రతినిధులు, జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొననున్నారు.


## భద్రత ఏర్పాట్లను పరిశీలించిన సీఎం



మేకార్తి దినపత్రిక,హైదరాబాద్:
నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు సమాచారం.
నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు.
సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

## రెండు టాక్స్ స్లాబ్ రేట్లకు జీఎస్‌టీ కౌన్సిల్ ఆమోదం

## మాక్రాన్‌తో మాట్లాడిన మోదీ



మేకార్తి దినపత్రిక,న్యూఢిల్లీ:
ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ఫోన్‌లో మాట్లాడారు. వివిధ రంగాల్లో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించారు. ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడే మార్గాలపై కూడా చర్చించారు.
మాక్రాన్‌తో సంభాషణల వివరాలను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రధాని పంచుకున్నారు. అధ్యక్షుడు మాక్రాన్‌తో చక్కటి సంభాషణలు జరిగాయని, వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై సమీక్షించామని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం సాధ్యమైనంత త్వరలో ముగిసేందుకు చేయాల్సిన ప్రయత్నాలతో సహా పలు అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. అంతర్జాతీయ శాంతి, సుస్థిరతను పెంపొందించడంలో ఇండియా-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలక పాత్ర కొనసాగించాలని కూడా నిర్ణయించినట్టు చెప్పారు.

మేకార్తి దినపత్రిక
07- 09 -2025 ఆదివారం
WWW.MEKARTIDINAPATRIKA.COM


# జాతీయం



## చాతిలో కత్తితో పోలీస్ స్టేషన్‌కు బాలుడు


గమనం,న్యూఢిల్లీ:
స్కూల్ బయట ఒక విద్యార్థిని ముగ్గురు బాలురు అడ్డుకున్నారు. అతడ్ని కత్తితో పొడిచారు. ఈ నేపథ్యంలో ఛాతిలో దిగిన కత్తితో ఆ బాలుడు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. దీంతో అతడ్ని ఆసుపత్రికి తరలించగా ఆ కత్తిని డాక్టర్లు తొలగించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 4న పహార్‌గంజ్ ప్రాంతంలోని స్కూల్ గేట్ వద్ద 15 ఏళ్ల బాలుడ్ని ముగ్గురు మైనర్ బాలురు అడ్డుకున్నారు. రెండు వారాల కిందట వారిలో ఒకరిపై జరిగిన దాడికి అతడు కారణమని అనుమానించారు. ఈ నేపథ్యంలో ఒక బాలుడు బీర్ బాటిల్ పగులగొట్టి చంపుతానని హెచ్చరించాడు. మరో బాలుడు కత్తితో అతడి ఛాతిలో పొడిచాడు.
కాగా, ఛాతిలో దిగిన కత్తితో ఆ బాలుడు పహార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. జరిగిన సంగతి పోలీసులకు చెప్పాడు. ఆ బాలుడ్ని తొలుత కళావతి సరన్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం ఆర్ఎంఎల్ ఆసుపత్రికి తరలించారు. ఆ బాలుడి ఛాతిలో దిగిన కత్తిని అక్కడి వైద్యులు విజయవంతంగా తొలగించారు.
మరోవైపు ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడ్ని కత్తితో పొడిచిన 15 నుంచి 16 ఏళ్ల వయస్సున్న నిందితులైన ముగ్గురు మైనర్ బాలురను అరాం బాగ్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. దాడికి వినియోగించిన కత్తి, పగిలిన బీర్ బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## మహిళలను బెంబేలెత్తిస్తున్న 'న్యూడ్ గ్యాంగ్'



లక్నో: దుస్తులు లేని వ్యక్తులు మహిళలను బెంబేలెత్తిస్తున్నారు. నిర్జన ప్రాంతాలకు వారిని ఈడ్చుకెళ్తున్నారు. దీంతో 'న్యూడ్ గ్యాంగ్' పట్ల మహిళలు భయాందోళన చెందుతున్నారు. నాలుగు సంఘటనలు జరుగడంతో పోలీసులు డ్రోన్లతో నిఘా పెట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భారాలా గ్రామానికి చెందిన ఒక మహిళ డ్యూటీకి వెళ్లేందుకు ఒంటరిగా నడిచి వెళ్లింది. నగ్నంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు ఆ మహిళను అడ్డుకున్నారు. నిర్జన ప్రాంతానికి ఈడ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా ఆమె తప్పించుకుని పారిపోయింది. తన కుటుంబానికి ఈ విషయం చెప్పింది. నాటి నుంచి ఆ మార్గంలో వెళ్లకుండా ఉండేందుకు ఉద్యోగం మారింది.
కాగా, ఆ గ్రామంలో ఇప్పటి వరకు ఇలాంటివి నాలుగు సంఘటనలు జరిగినట్లు గ్రామస్తులు ఆరోపించారు. తాజా సంఘటన నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు
దర్యాప్తు చేపట్టారు. డ్రోన్లతో ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. నిఘా కోసం సీసీటీవీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. మహిళల భద్రత కోసం మహిళా పోలీసులను ఆ ప్రాంతంలో మోహరించినట్లు వెల్లడించారు. అయితే ఆకతాయిల పనిగా కొందరు గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

## విరిగిపడుతున్న కొండచరియలు



ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్న విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టికి జనజీవనం అస్తవ్యస్థమైంది. ముఖ్యంగా జమ్ముకశ్మీర్ సహా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. భారీ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. అనేక చోట్ల భారీగా కొండచరియలు విరిగిపడుతున్నాయి.
తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. సిమ్లా (%వాష్ట్రఅఎశ్రీఝ%) జిల్లాలోని రాంపూర్ సబ్‌డివిజన్‌లోని జూరి సమీపంలో బండరాళ్లు రోడ్డుపై పడ్డాయి. దీంతో ఆ రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. మరోవైపు గాంచ్వా ప్రాంతంలోనూ కొండచరియలు విరిగిపడటంతో చెట్లు, రోడ్లు దెబ్బతిన్నాయి. సిర్మౌర్ జిల్లా నౌహ్రాధార్ సమీపంలోనూ చౌకర్ గ్రామంలో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. సుమారు 200 మీటర్ల కొండభాగం కూలిపోయింది. అదృష్టవశాత్తూ ఆయా ప్రమాదాల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

## 790 పేజీల చార్జిషీట్



భర్తను మధ్యప్రదేశ్ నుంచి హనీమూన్ పేరుతో మేఘాలయకు తీసుకెళ్లి హత్య చేయించిన ఘటన మూడు నెలల క్రితం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ కేసు దర్యాప్తు కోసం మేఘాలయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. మొత్తం 790 పేజీల చార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించింది.
ఈ చార్జిషీట్‌లో హతుడి భార్య సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుశ్వాహ్ సహా ఐదుగురు నిందితులపై పోలీసులు అభియోగాలు మోపారు. ప్రస్తుతం ఆ ఐదుగురు నిందితులు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో మరిన్ని ఫోరెన్సిక్ రిపోర్టులు అందిన తర్వాత మరో ముగ్గురు సహ నిందితులపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు సిట్ వెల్లడించింది. సోనమ్‌ను ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా పేర్కొన్నారు. హత్య అనంతరం 17 రోజులపాటు సోనమ్ దాగివున్న భవన యజమానిని కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. ఈ ఛార్జ్‌షీట్‌ను పరిశీలించిన తర్వాత కోర్టు ఈ కేసులో తదుపరి విచారణ జరపనుంది. కాగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. ఈ ఏడాది మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరిగింది.

ప్రియుడి కోసం భర్త హత్యకు ప్లాన్ చేసిన సోనమ్ రఘువంశీ.. మే 20న హనీమూన్ పేరుతో భర్తను మేఘాలయకు తీసుకెళ్లింది. అక్కడ మే 22న రాజా రఘువంశీని ప్రియుడి స్నేహితులతో హత్య చేయించింది. అనంతరం నిందితులు ఇండోర్ వచ్చి ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లారు. సోనమ్‌ను ఆమె ప్రియుడు కుశ్వాహ్ ఓ అద్దె ఇంట్లో ఉంచాడు. హనీమూన్‌కు వెళ్లిన కొడుకు, కోడలు తిరిగి రాకపోవడంతో రఘువంశీ కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసు పెట్టారు.
ఈ క్రమంలోనే అదృశ్యమైన 11 రోజుల తర్వాత అంటే జూన్ 1న సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలోగల లోతైన లోయలో పోలీసులు రాజారఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా ఉన్నట్టుండి జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో ప్రత్యక్షమైంది. ఎవరో తన కిడ్నాప్ చేసి ఘాజీపూర్‌లో వదిలివెళ్లినట్లు నాటకం ఆడింది. కానీ పోలీసులు అప్పటికే తమకు లభించిన ఆధారాల ఆధారంగా తమదైన శైలిలో ప్రశ్నించడంతో నేరం ఒప్పుకుంది. ప్రియుడితో కలిసి తానే తన భర్తను హత్య చేయించినట్లు చెప్పింది. దాంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఆమెకు సహకరించిన ప్రియుడు రాజ్ కుశ్వాహ్, ఇతర నిందితులను కూడా పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 11న నిందితులు ముగ్గురిని కోర్టులో హాజరుపర్చగా కస్టడీకి పంపింది. తాజా ఈ కేసులో చార్జిషీట్ దాఖలైంది.

## ముదిరిన విభేదాలు



మదురై: అన్నాడీఎంకేలో విభేదాలు ముదిరాయి. పార్టీ సీనియర్ నేత, శాసనసభ్యుడు కేఏ సెంగోట్టియన్‌ను పార్టీ పదవుల నుంచి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి శనివారంనాడు తొలగించారు. ఈమేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వచ్చాయి. సెంగోట్టియన్ ప్రస్తుతం ఈరోడ్ సబర్బన్ వెస్ట్ డిస్ట్రిక్‌కు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ, జిల్లా సెక్రటరీగా ఉన్నారు. పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులతో దిండిగల్‌లోని ఓ హొటల్‌లో పళనిస్వామి శనివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సెంగోట్టియన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. పళనిస్వామిని కలిసిన వారిలో మాజీ మంత్రులు దిండిగల్ శ్రీనివాసన్స నాథం విశ్వనాథన్, కేపీ మునుసామి, ఎస్‌పీ వేలుమణి, కామరాజ్, ఓసీ మణియన్, విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.


సెంగోట్టియన్ స్పందన
అణ్ణాడీఎంకే అధిష్ఠానవర్గం పార్టీ పదవుల నుంచి తనను తప్పించడంపై సెంగోట్టియన్ సంతోషం వ్యక్తం చేసారు. 'ఐ యామ్ హ్యాపీ' అని చెప్పారు. వీకే శశికళ, ఓ పన్నీర్ సెల్వం, టీటీవీ దినకరన్‌తో సహా బహిష్కృత నేతలందరినీ తిరిగి పార్టీలోకి తీసుకోవాలని సెంగోట్టియన్ డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే ఈ చర్య తప్పనిసరని శుక్రవారంనాడు మీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత కూడా పార్టీ సీనియర్ నేతలు ఈపీఎస్‌ను కలిసి పార్టీని వీడిన వారిని వెనక్కి తీసుకురావాలని కోరామని, అయినప్పటికీ తమ సలహాను ఈపీఎస్ ఖాతరు చేయలేదని అన్నారు. ఐక్య అన్నాడీఎంకే కోసం తాను కృషి చేస్తున్నానని, 2016 నుంచి ఏ ఎన్నికలు తమకు అనుకూలంగా రాలేదని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకుని ఉంటే తమకు 30 సీట్లు వచ్చేవని అన్నారు. బహిష్కృత నేతలను తిరిగి పార్టీలోకి తీసుకుంటేనే అన్నాడీఎంకే ఈసారి ఎన్నికల్లో గెలుస్తుందని కుండబద్ధలు కొట్టారు. ఈ నేపథ్యంలో సెంగోట్టియన్‌ను పార్టీ పదవుల నుంచి ఈపీఎస్ తొలగించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



## ముంబైని పేల్చేస్తామన్న వ్యక్తి

### 24 గంటల్లో అరెస్ట్


ముంబై:
ముంబై మహానగరాన్ని మానవబాంబులతో పేల్చేస్తామంటూ వాట్సాప్ మెసేజ్‌లతో కలకలం సృష్టించిన వ్యక్తిని కేవలం 24 గంటల్లో పోలీసులు అరెస్టు చేశారు. అతనిని బిహార్‌కు చెందిన 51 ఏళ్ల అశ్విని కుమార్‌గా గుర్తించారు. సిటీలో 34 'మానవబాంబులు' ప్రవేశించినట్టు ముంబై ట్రాఫిక్ పోలీసులను బెదిరించిన గంటల్లోనే నొయిడాలో అతన్ని అరెస్టు చేశారు.
ముంబై పోలీసులు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఈ విషయం వెల్లడించారు. క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఈ అరెస్టు చేసినట్టు చెప్పారు. నేరానికి ఉపయోగించిన ఫోన్, సిమ్ కార్డు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ముంబై ట్రాఫిక్ వాట్సాప్ హైల్ప్‌లైన్‌కు శుక్రవారంనాడు బాంబు బెదిరింపు వచ్చిందని, దీంతో వదంతులు నమ్మరాదని, ఎలాంటి సహాయం అవసరమైనా తమను నేరుగా సంప్రదించాలని ప్రజలను కోరినట్టు చెప్పారు.
ఏవరీ అశ్విని కుమార్?
నిందితుడు అశ్వనీ కుమార్ వృత్తిరీత్యా జ్యోతిష్యుడు. పాట్నాలోని పాటలిపుత్రలో వాస్తు కన్సల్టెంట్‌గా ఉన్నాడు. గత ఐదేళ్లుగా నొయిడా సెక్టార్ 79లో తన తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. అతని తండ్రి సురేష్ కుమార్ పదవీవిరమణ చేసిన విద్యాశాఖ అధికారి. తల్లి ప్రభావతి హౌస్‌మేకర్. భార్య అర్చనను విడిచిపెట్టేశాడని, ఆర్థికపరమైన గొడవలు



ఉన్నాయని పోలీసులు తెలిపారు. 2023లో అశ్వనీకుమార్‌పై బిహార్‌కు చెందిన అతని ఫ్రెండ్ ఫిరోజ్ ఫుల్వారి పాట్నాలోని షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టాడు. దీంతో మూడు నెలల పాటు కుమార్ జైలులో ఉన్నాడు. ఫిరోజ్‌ను టెర్రర్ కేసులో ఇరికించే ఉద్దేశంతోనే కుమార్ తాజాగా బెదిరింపు మెసేజ్‌లు పంపినట్టు ఇన్వెస్టిగేటర్లు చెబుతున్నారు. అరెస్టు సమయంలో కుమార్ నుంచి ఏడు మొబైల్ ఫోన్లు, మూడు సిమ్ కార్డులు, ఆరు మెమరీ కార్డులు, రెండు డిజిటల్ కార్డులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పోలీసులు స్వాధీన చేసుకున్నారు. భారతీయ న్యాయ సంహితలోని 196(1)(%ఝ)(ఎ%), 351(2), 351(3), 351(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# అంతర్జాతీయం

## మోదీ గొప్ప ప్రధాన మంత్రే కానీ...



భారత్‌పై అమెరికా భారీ సుంకాలు విధించడంతో రెండు దేశాల మధ్య సంబంధాలు ఇటీవల బలహీనపడ్డాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ని పొగిడినట్టే పొగిడి, అతడి తీరు నచ్చలేదని వ్యాఖ్యానించారు.
%ట్రంప్ శుక్రవారం వైట్‌హౌస్‌లో సీఈవోలకు ఇచ్చిన విందు సందర్భంగా మాట్లాడుతూ.. భారత్, రష్యాలకు దూరమయ్యాం అంటూ తన ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. ఆ రెండు దేశాలు చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని పేర్కొన్నారు. దీనిపై శనివారం మీడియా ప్రశ్నించగా ఆయన స్పందించారు. రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తోందని, అది తనను చాలా నిరాశకు గురిచేసిందని చెప్పారు.
రష్యా చమురు కొనుగోలు చేయవద్దని భారత్‌కు తాను చెప్పానని, అయినా వెనక్కి తగ్గకపోవడంతో భారత దిగుమతులపై పెద్ద మొత్తంలో టారిఫ్‌లు విధించానని ట్రంప్ తెలిపారు. అయితే తాను భారత్‌పై విధించిన 50 శాతం సుంకాలు చాలా ఎక్కువేనని ఆయన అంగీకరించారు. ప్రధాని నరేంద్రమోదీతో తనకున్న వ్యక్తిగత సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు.
భారత్‌తో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నారా..?' అని మీడియా ప్రశ్నించగా.. 'కచ్చితంగా' అని ట్రంప్ బదులిచ్చారు. 'నేను ఎప్పుడూ అదే కోరుకుంటా. ప్రధాని మోదీతో నేను ఎప్పుడూ స్నేహంగానే ఉంటా. ఆయన గొప్ప ప్రధాని. కానీ.. ప్రస్తుతం ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు. భారత్-అమెరికా దేశాల మధ్య ప్రత్యేకమైన బంధం ఉంది. దీనిపై ఆందోళన అవసరం లేదు' అని చెప్పారు.
ఇటీవల మోదీ అమెరికాలో పర్యటించిన విషయాన్ని కూడా ట్రంప్ గుర్తుచేశారు. శుక్రవారం ఆయన ట్రూత్ సోషల్‌లో.. 'భారత్, రష్యాలను అమెరికా కోల్పోయింది. అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయి' అని పేర్కొన్నారు. ఆ పోస్టుతోపాటు ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు కలిసి ఉన్న ఫొటోను కూడా ట్రంప్ పంచుకున్నారు. ఆ మూడు దేశాలు సుదీర్ఘ, సుసంపన్న భవితవ్యం కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు వ్యంగ్య కామెంట్స్ చేశారు.

## ఇమ్రాఖాన్ సోదరిపై కోడిగుడ్ల దాడి



పాకిస్థాన్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖానుమ్‌పై దాడి జరిగింది. సొంత పార్టీ మద్దతుదారులే ఆమెపై దాడి చేశారు. రావల్పిండిలోని అడియాలా జైలు వెలుపల విలేకరులతో మాట్లాడుతున్న సమయంలో పీటీఐ మద్దతుదారులు ఆమెపై కోడిగుడ్డు విసిరారు.
తోషాఖానా కేసుకు సంబంధించి అడియాలా జైలులో జరుగుతున్న విచారణకు హాజరైన ఇమ్రాన్ సోదరి .. అనంతరం జైలు బయట మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్నారు. అదే సమయంలో ఓ మహిళ ఆమెపైకి కోడిగుడ్డు విసిరింది. ఈ ఆకస్మిక పరిణామంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు. అప్రమత్తమైన పోలీసులు దాడికి పాల్పడిన మహిళను అరెస్ట్ చేశారు. ఆమెతో పాటూ మరో మహిళను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## సహాయక చర్యల్లో మత చాందసం



కాబుల్: అఫ్గానిస్థాన్‌లో మత ఛాందసవాదంతో పెట్టిన కొన్ని నిబంధనలు మహిళల ప్రాణాలను హరిస్తున్నాయి. భారీ భూకంపంతో శిథిలాల కింద ప్రాణాలతో ఉన్న మహిళలను పురుష సహాయక సిబ్బంది రక్షించడంలేదు. తాము వారిని ముట్టుకోకూడదు కాబట్టి రక్షించ లేమని, వారిని మహిళా రెస్క్యూ సిబ్బందే కాపాడాలని వారు తప్పుకుంటున్నారు.
దీంతో తగినంత మంది మహిళా రెస్క్యూ సిబ్బంది లేకపోవడంతో బాధితులు నిస్సహాయంగా శిథిలాల కింద చిక్కుకుపోయి రక్షించమంటూ ఆర్తనాదాలు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా వచ్చిన వరుస భూకపంపాలతో 2,200 మంది మరణించి మరుదిబ్బగా మారిన అ

## అమెరికా అంతా ఇప్పటికే నిండిపోయింది

న్యూఢిల్లీ : ఒకవైపు సుంకాలు.. మరోవైపు వలస విధానాలపై కఠిన నిర్ణయాలు.. వెరసి భారత్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ట్రంప్ సర్కారు ఇప్పటికే తీసుకొచ్చిన కొత్త వీసా నిబంధనలతో అమెరికాలోని భారతీయ విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు దీనికి ఆజ్యం పోసేలా ట్రంప్ మద్దతుదారులు భారత వ్యతిరేక ప్రచారాన్ని ఉద్ధృతం చేశారు. 'ఇండియన్స్.. గెట్ అవుట్', 'మీతో యూఎస్ ఇప్పటికే నిండిపోయింది. కొత్తవారు వద్దు' అంటూ మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) మద్దతుదారులు, ట్రంప్ అనుకూలురు పలు పోస్టులు పెడుతున్నారు. ఆన్‌లైన్ ప్రచారం ఉధృతం కావడంతో అమెరికాలోని భారతీయులు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.
ఉద్రిక్తతలకు ఆజ్యం ఇలా..
జనవరి 20న అధికారంలోకి వచ్చింది మొదలు అక్రమ వలస లు, హెచ్1బీ వీసాలు, గ్రీన్‌కార్డు, జన్మతః పౌరసత్వ రద్దు, ఎఫ్1, ఓపీటీ.. ఇలా ప్రతీ అంశంలో ట్రంప్ సర్కారు తీసుకొంటున్న నిర్ణయాలు భారతీయులకు కునుకులేకుండా చేస్తున్నది. 'అమెరికా ఫస్ట్', 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (మాగా) నినాదాల్ని చూపిస్తూ విదేశీయులపై ట్రంప్



విధిస్తున్న ఆంక్షలు.. ఇండియన్ల 'డాలర్ డ్రీమ్స్'ను కల్లలుగా మారుస్తున్నాయి. భారతీయ వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకం విధింపు నిర్ణయం దరిమిలా యూఎస్-ఇండియా మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యేలా చేశాయి. ఈక్రమంలో ట్రంప్ ఎన్నికల నినాదం మేక్ అమెరికా గ్రేట్ అగైన్(మాగా) ప్రచారకులు సోషల్ మీడియా వేదికగా భారత వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేశారు. భారత్‌పై ట్రంప్ తీసుకొన్న తాజా చర్యలను గట్టిగా సమర్థిస్తున్న కన్జర్వేటివ్ ప్రముఖులు.. భారతీయ ఉద్యోగులతోపాటు కాల్ సెంటర్లపై కూడా తమ సోషల్ మీడియా వేదికల ద్వారా విద్వేష ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. వీరందరికీ సోషల్ మీడియాలో విపరీతమైన ఫాలోవర్లు ఉండడంతో తక్కువ వ్యవధిలోనే ఈ ప్రచారం దావానలంలా వ్యాపించింది.

మేకార్తి దినపత్రిక
07- 09 - 2025 ఆదివారం

## అమరవీరుల సంస్మరణ

# సభ జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి..

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 6**
**చేర్యాల ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్**

చేర్యాల సెప్టెంబర్ 6: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈనెల 16న బైరాన్ పల్లి బురుజు వద్ద జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునివ్వడం జరిగింది. శనివారం రోజున చేర్యాల సిపిఎం కార్యాలయంలో చేర్యాల ప్రాంత జిల్లా కమిటీ సభ్యుల మండల కార్యదర్శుల సమావేశం కొంగరి వెంకట మావో అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం దున్నేవాడికె భూమి, వెట్టి చాకిరి విముక్తి జరగాలని నాటి భూస్వాముల, దొరల, జమీందారుల, నైజాం రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా కార్మికులు, కౌలు రైతులు, వృత్తిదారులు ఏకమై తమ హక్కుల సాధన కోసం, నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల కు నిలువెత్తు సాక్ష్యం బైరాన్ పల్లి బురుజు. ఈ బురుజును కేంద్రంగా చేసుకొని గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసి పోరాడిన వీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాటి పోరాటాన్ని హిందూ ముస్లింల పోరాటంగా వక్రీకరిస్తూ చరిత్రను పక్కదారులు పట్టించే ప్రయత్నం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాదని. నాడు నైజాం రాజులు, భూస్వాములు ప్రవర్తించిన తీరునే నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను, రైతు వ్యతిరేక విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మికులకు కనీస వేతనాలను అందకుండా 12 గంటల పని విధానాన్ని ముందుకు తీసుకొస్తుందని, రైతుల భూములను కార్పొరేటు బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టే కుట్రలను అనుసరిస్తూ ప్రజలకు విద్యా, వైద్యాన్ని దూరం చేస్తూ ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్న నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలంతా ఏకమై పోరాడాలని నేటితరం నాటి తెలంగాణ




సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సెప్టెంబర్ 16న బైరాన్ పల్లి అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయడానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిన కృష్ణారెడ్డి, అత్తిని శారద, తాడూరి ప్రశాంత్, మండల కార్యదర్శిలు బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్ రాళ్ల బండి నాగరాజు, ఎండి షఫీ యుద్దీన్, చేర్యాల టౌన్ కమిటీ సభ్యులు ఇప్పకాయల శోభ, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

# సద్వినియోగం చేసుకోవాలి




మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 6
చేర్యాల ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్

చేర్యాల టౌన్ లో సాయి రాహుల్ భారత్ గ్యాస్ రామచంద్రం వారి ఆధ్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ చేర్యాల నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతున్నది. ఈ శిబిరానికి కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి డాక్టర్ బాలకిషన్ విచ్చేయడం జరుగుతున్నది. డాక్టర్ లు మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం నందు కంటి పరీక్షలు నిర్వహించబడును. ఇట్టి క్యాంపుకు వచ్చిన వారిలో కంటి ఆపరేషన్లు అవసరం ఉన్న వారికి లేజర్ పద్ధతి ద్వారా కంటి ఆపరేషన్లు చేయబడును. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోగలరని డాక్టర్ మాధవి డాక్టర్ బాలకిషన్ అన్నారు.

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 6
చేర్యాల ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్

చేర్యాల మండల కేంద్రంలో బిజెపి చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. జిఎస్టి 18% నుండి 8 % వరకు తగ్గించినందుకు పేదల పక్షాన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉంటుందని బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ మరియు బిజెపి పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా దీపావళి పండుగలు ముందు తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతుందని అన్నారు పేద మధ్య తరగతి వర్గానికి ఇది మోడీ ఇచ్చిన గొప్ప బహుమానం అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న తాజా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఉరాట కలిగించిందన్నారు. వైద్యరంగం ఇన్సూరెన్స్ రంగాల్లో కూడా జిఎస్టి తగ్గింపు అమలులోకి వచ్చిందని ఆసుపత్రి సేవలు వైద్య పరికరాలు ఆరోగ్య భీమా పాలసీలపై పన్ను తగ్గడం వల్ల సాధారణ ప్రజలకు చౌకగా ఆరోగ్య సేవలు అందుబాటులోకి రానున్నయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ ,బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి , బిజెపి జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, నాయకులు మన్నె సత్య వర్ధన్,పట్టణ ప్రధాన కార్యదర్శి వంగ సిద్దిలింగం,మడికొండ శ్రీనివాసరావు, ఆవుషేర్ల నరసింహులు, కుర్రారం బాల నర్సయ్య, బిజెపి మండల కార్యదర్శి పోలోజు రవి చారి, బీజేవైఎం మండల అధ్యక్షులు యాసరేణి లక్ష్మీపతి, వెలుగల వినయ్ కుమార్, బూత్ అధ్యక్షులు నిమ్మ లక్ష్మారెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, కేతోజు సాయికుమార్ చారి, ఖాతా నాగరాజు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా అరెస్ట్

### సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు




మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 6ా
చేర్యాల ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్

చేర్యాల పట్టణ కేంద్రంలో గంజాయి కేసులో నిందితులను అరెస్టు చేసిన చేర్యాల పోలీసులు నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు 440 గ్రాముల గంజాయి స్వాధీనం రెండు మొబైల్ ఫోన్లు
గంజాయి కు ఉపయోగించే రోల్ పేపర్ బెండల్ మరియు స్పిరిట్ బాటిల్ చేర్యాల సిఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ
నిందితుల వివరాలు
1 బొడ్డు చందు తండ్రి యోగేంద్ర ప్రసాద్, వయస్సు 26 సంవత్సరములు, నివాసం చేర్యాల పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీ
2 పొన్నబోయిన పవన్ తండ్రి కిష్టయ్య, వయస్సు 21 సంవత్సరాలు, నివాసం చుంచనకోట గ్రామం,మండలం చేర్యాల.

ఉదయం సమయమునపై నిందితులు ఇద్దరు కలసి చేర్యాలలో లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ బ్యాక్‌సైడ్ గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు,చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసిపై నిందితున్ని పట్టుకొని విచారించగా హైదరాబాద్‌లో గురు_తెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకుని తెచ్చినా మని తెలిపినారు.నిందితుల వద్ద నుండి గంజాయి ,సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకుని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని చేర్యాల సిఐ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు చేర్యాల సీఐ శ్రీను మాట్లాడుతూ గ్రామాలలో మరియు హొటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447, లకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నవీన్, టాస్క్ ఫోర్స్ పోలీసులు, మరియు చేర్యాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న

## రిజర్వ్ ఇన్స్పెక్టర్ రమేష్.



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 06 సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన తల్లి-కొడుకు ద్విచక్రవాహనంపై కరీంనగర్ వైపు వెళ్తుండగా, వెంకట్రావుపల్లి గ్రామ శివారులో వారి వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తలకు గాయాలు అయ్యాయి.
ఈ సమయంలో డ్యూటీలో భాగంగా అటు వైపు వెళ్తున్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ రమేష్ వారిని గమనించి,తన వాహనాన్ని ఆపి హుటాహుటిన తన వాహనంలో కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ చేరుకోవడంతో వారిని అందులో ఎక్కించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించేలా సకాలంలో చర్యలు తీసుకొని మానవత్వం చాటుకున్నరు.

# నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 06 సిరిసిల్ల ప్రతినిధి

సిరిసిల్ల పట్టణంలో నేడు జరిగే నిమజ్జన కార్యక్రమాలకు 400 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కూడా నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి.నిమజ్జనం విజయవంతంగా పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిసిచాలిఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయి.ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా పికెట్స్ ,పుష్పింగ్ పార్టీ లు ఏర్పాటు.నిర్ణిత సమయానికి నిమర్జనం పూర్తి చేసి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలి.నిమార్జనానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నాం.

# సీఎంపై వ్యక్తిగత దూషణలకు పాల్పడిన

## బీఆర్ఎస్ కార్యకర్తపై పోలీసులకు ఫిర్యాదు



### ఇప్పటికే మూడు సార్లు యూరియా తీసుకెళ్లి ఇష్టారీతిన ఆరోపణలు

### జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

మేకార్తి దిన పత్రిక సెప్టెంబర్ 06 సిరిసిల్ల ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరఫరా చేసిన యూరియా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ మూడు సార్లు తీసుకెళ్లి ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సరికాదని జిల్లా వ్యవసాయ అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వాఖ్యలు,వ్యక్తిగత దూషణలు చేశారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు గురువారం ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు.
ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో గోదాం వద్ద యూరియా కోసం వచ్చిన రైతుల సమక్షంలోనే అందరూ చూస్తుండగానే ఎల్లారెడ్డిపేట బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తన కాలికి తొడిగిన చెప్పునుఎత్తి చూపుతూ వ్యక్తిగత దూషణలకు దిగాడని, అతడిపై విచారణ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు.ఆయన సీఎంను దూషించిన ఆడియో వీడియో రికార్డులను ఫోటోలను పోలీసులకు ఆయన అందజేశారని, ఎల్లారెడ్డిపేట పోలీసులు లక్ష్మణ్ యాదవ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.. మానుక లక్ష్మణ్ యాదవ్ ఇప్పటికే మూడు సార్లు యూరియా తీసుకెళ్లారని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం స్పష్టం చేశారు. యూరియా తీసుకెళ్తూ ఇలా ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేయడం సరికాదని పేర్కొన్నారు.

# 8వ తేదీన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

### వేములవాడ మాతృశ్రీ హాస్పిటల్ లో ఏర్పాట్లు




మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 06 ప్రతినిధి

రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన సోమవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నారు. ఆపరేషన్ చేయించుకోవాలనుకునే వారు ఆపరేషన్ చేయించుకోవాలనుకునే వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, రూ. 220 రక్తం పరీక్ష కోసం చెల్లించాలి. తినడానికి ఒక ప్లేట్, గ్లాస్, రెండు దుప్పట్లు వెంట తీసుకురాగలరు. ఉచిత బోజన వసతి కల్పించడం జరుగుతుంది.
ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీకంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ తీసుకురావడం జరుగుతుంది. ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇవ్వబడును.
సద్వినియోగం చేసుకోవాలి
కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ కోరారు. కావలసిన పత్రాలు వెంట తీసుకురావాలి.
పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
డాక్టర్ సంతోష్ కుమార్ 90003 02223
లయన్ బచ్చు వంశీకృష్ణ 91776 81744
లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్ 97044 28009

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Pri- ted at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,. RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com